**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**2 సెప్టెంబరు, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **రాష్ట్రంలోని సాంఘిక, గిరిజన మరియు ఆశ్రమ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (IT), కంప్యూటేషనల్ థింకింగ్ (CT) ట్రైనర్స్‌ను APCOSలో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించుట గురించి...**

**ఆర్యా!**

రాష్ట్రంలోని సాంఘిక, గిరిజన, ఆశ్రమ మరియు గిరిజన గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న 427 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు – ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (IT), కంప్యూటేషనల్ థింకింగ్ (CT) ట్రైనర్స్ పని చేస్తున్నారు. వీరు APSSDC నిర్వహిస్తున్న నైపుణ్య వికాస ప్రాజెక్టు (స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు)లో గత మూడు సంవత్సరాలుగా ప్రైవేటు ఏజెన్సీల ద్వారా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిబిఎస్ఈ సిలబస్ విధానంలో కంప్యూటర్ టెక్నాలజీకి ప్రముఖ పాత్ర ఉన్నది. స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన ఎక్విప్‌మెంట్ కూడా APSSDC ఏర్పాటు చేసిఉన్నది.

2021 మే 31 నుండి ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనివలన ఈ 427 మంది ట్రైనర్స్ ఉపాధి కోల్పోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ ప్రాజెక్టు నిలిపివేయడం వలన కోట్ల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన సాంకేతిక పరికరాలు వృధా అవుతాయి.

అందువలన సాంఘిక, గిరిజన, సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న వీరిని APCOSలో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాము. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని మీరు హామీ ఇచ్చి ఉన్నారు. అందువల్ల వీరికి ఉద్యోగ భద్రత కల్పించి, APCOSలో కొనసాగించడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి